# ముఖ్యమంత్రి రేవంత్ దుర్మార్గపు రాజకీయాలను ప్రజలు గమనిస్తున్నారు



**దేవరకొండ సెప్టెంబర్ 17 శాసనసభ న్యూస్ ప్రతినిధి** మాజీ మంత్రి,బి ఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ శ్రేణుల భారీ నిరసన.. దేవరకొండ నియోజకవర్గ కేంద్రంలో తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేసి బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ దుర్మార్గపు రాజకీయాలను ప్రజలు గమనిస్తున్నారు తగిన గుణపాఠం చెప్పే రోజు దగ్గరలోనే ఉంది అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ గారు అన్నారు. మంగళవారం మాజీ మంత్రి,బి ఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుతో మేరకు నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ శ్రేణుల భారీ నిరసన కార్యక్రమం నిర్వహించి,దేవరకొండ నియోజకవర్గ కేంద్రంలో తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ........ తెలంగాణ రాష్ట్రం పేరు ఎత్తితే తుపాకులతో కాల్చితామన్న వారే నేడు రాజీవ్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నారు అని తెలిపారు.తెలంగాణ పేరు ఉచ్చరించలేని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని గెలిపించడం తెలంగాణ ప్రజలు చేసుకున్న దురదృష్టం అని అన్నారు 14 ఏళ్ల పోరాడి సాధించుకున్న తెలంగాణను అన్ని వర్గాల ఆమోదంతో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారు అని గుర్తు చేశారు హైదరాబాద్ అభివృద్ధిలో భాగంగా సెక్రటేరియట్, అమర జ్యోతి, అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసి ఆ ప్రాంతాన్ని పెద్ద కూడలిగా మార్చారు అని తెలిపారు.ఆ కూడలిలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని పెట్టాలని %ఖజ=% ఆలోచన చేశారనే.. ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆ స్థలంలో రాజీవ్ గాంధీ విగ్రహాన్ని పెట్టడం తెలంగాణ సమాజాన్ని అవమానించడమే అని అన్నారు రాజీవ్ గాంధీ విగ్రహాన్ని పెట్టొద్దని మేము చెప్పడం లేదు.. కానీ ఆ స్థలంలో పెట్టకూడదని ఇక్కడ తెలంగాణ తల్లి విగ్రహాన్ని మాత్రమే పెట్టాలి అని ఆయన డిమాండ్ చేశారు తెలంగాణ తల్లి విగ్రహం కాకుండా రాజీవ్ గాంధీ విగ్రహం పెట్టడం దుర్మార్గమైన చర్య అని అన్నారు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్మించిన 150 అడుగుల అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన లైబ్రరీకి తాళం వేశారు.. ఇది సరికాదు అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు %టఎచీ% రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్, ముక్కమల్ల బాలయ్య,కాశిరెడ్డి రవీందర్ రెడ్డి, కొండూరి శ్రీనివాస్,ముత్యాల రవి, వేముల రాజు,బోడ్డుపల్లి కృష్ణ, రమావత్ తులిసిరమ్,ఆరేకంటి రాములు, పొట్ట మదు,ఆకుతోట నర్సింహ,లాక్పతి నాయక్, సత్తార్,ఆఫ్రోజ్, ఇలియాస్ పటేల్,వాజిద్,బాబా,మేదం రాములు, షేక్ జమీర్ బాబా,నజీర్, కాశగొని యాదయ్య,గుండాల వెంకట్,భారత్, గడ్డం శేఖర్ గౌడ్, గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాభవన్ లో ఘనంగా “ప్రజాపాలన దినోత్సవం” వేడుకలు





ప్రజాభవన్ పైన జాతీయ జెండా ఆవిష్కరణ

ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి

**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 17 శాసనసభ న్యూస్ ప్రతినిధి** తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని ఇబ్రహీంపట్నం ప్రజాభవన్ లో ఘనంగా వేడుకలు నిర్వహించారు. మంగళవారం నాడు ప్రజాభవన్ పైన ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అమరవీరుల స్థూపానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ ప్రజలవద్దకే ప్రజా ప్రభుత్వ గ్యారంటీ పథకాలు అన్నారు. త్వరలో పేదలకు రేషన్ కార్డులు అందజేసే బాధ్యత తమపై ఉందన్నారు. త్వరలోనే ఇందిరమ్మ ఇల్లు అందచేస్తామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే తో పాటుగా సింగిల్ విండో మాజీ చైర్మన్, గడ్డ మల్లయ్యగూడ మాజీ సర్పంచ్ గుండ్లపల్లి సురేందర్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాల్ గ్రామశాఖ యువజన విభాగం అధ్యక్షుడు దొంతమోని శ్రీకాంత్ గౌడ్ , రామలింగం, ఆరుట్ల మాజీ ఎంపీటీసీ కావలి శ్రీనివాస్ , తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు తల్లి విగ్రహానికి పాలాభిషేకం

**దండు గ్రామంలో కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు**

**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 17 శాసనసభ న్యూస్ ప్రతినిధి** ఈరోజు రాచరిక వ్యవస్థ నుంచి ప్రజాస్వామ్యంలోకి ఎంతోమంది స్వాతంత్ర సమర యోధులు భూమికోసం, భుక్తి కోసం, తెలంగాణ విముక్తి కోసం ఆనాడు ఎంతోమంది ముఖ్యంగా చాకలి ఐలమ్మ, దొడ్డి కుమరయ్య ఇంకా ఎంతోమంది తెలంగాణ సాధించడానికి సెప్టెంబర్ 17న మనకు తెలంగాణ విమోచన దినోత్సవం గా ప్రకటించడం జరిగింది. మంగళవారం దండుమైలారం గ్రామంలో తెలంగాణ తల్లికి పాలాభిషేకం చేసి పూలమాలలు వేసిన ఇబ్రహీంపట్నం మాజీ ఎంపీపీ కృపేష్, మండల పార్టీ అధ్యక్షులు చిలకల బుగ్గ రాములు, ప్రధాన కార్యదర్శి గంగిరెడ్డి భాస్కర్ రెడ్డి, యువజన విభాగం నియోజకవర్గం అధ్యక్షులు జర్కోని రాజు, ఎస్సీ సెల్ అధ్యక్షులు పి మైసయ్య, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పొన్నాల జగదీష్, ఉద్యమ నాయకులు జి. అప్పారావు, మండల యూత్ ఆర్గనైజర్ సెక్రెటరీ సన్నాయిల ప్రేమ్, గ్రామఅధ్యక్షులు మంగ ఐలేష్, జంగయ్య,లింగంరాజు, బాలు, శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే సెప్టెంబర్ 17న రజాకారులను వ్యతిరేకంగా నిజాం నవాబులు గద్దెదించాలని సాకలి ఐలమ్మ దొడ్డి కొమురయ్య పోరాటాలను మనం స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలంగాణ తల్లికి పూలమాలలు వేయడం జరిగింది.





# సిపిఐ కమ్యూనిస్టుల పోరాటాలతోనే తెలంగాణకు స్వాతంత్ర్యం

తెలంగాణ విలీనమే విమోచనం కాదు

పల్లా దేవేందర్ రెడ్డి సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి

**దేవరకొండ సెప్టెంబర్ 17 శాసనసభ న్యూస్ ప్రతినిధి :** తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట 76వ వారోత్సవాల సందర్భంగా దేవరకొండ పల్లా పర్వత్ రెడ్డి భవన్ సిపిఐ కార్యాలయంలో జాతీయ జెండాను సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి ఆవిష్కరించడం జరిగింది అనంతరం అయన మాట్లాడుతూ భూమికోసం,భుక్తి కోసం,తెలంగాణ విముక్తి కోసం భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆధ్వర్యంలో సాయుధ పోరాటం చేసి నిజాం నియంత పాలన నుంచి, దొరల, భూస్వాముల అరాచకాల నుండి నాటి తెలంగాణను విముక్తి చేసిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరవీరులకు జోహార్లు ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి దేప సుదర్శన్ రెడ్డి, మండల కార్యవర్గ సభ్యులు పల్లా రంగారెడ్డి,జూలూరి వెంకట్రాములు,వలమల్ల ఆంజనేయులు,కిన్నెర యాదయ్య,నాగవరం వెంకటేశ్వర్ రావు, నీలా వెంకటయ్య, ఎండి మైనొద్దీన్,మండల కౌన్సిల్ సభ్యులు, పట్టణ శాఖ కార్యదర్శులు పగిల్లా బుచ్చయ్య,కాటం గోవర్ధన్,ఎండి వహాబ్ తదితరులు పాల్గొన్నారు.



## ఎర్ర యల్లమ్మ మృతి బాధాకరం

:-మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్



**దేవరకొండ సెప్టెంబర్ 17 శాసనసభ న్యూస్ ప్రతినిధి** డిండి మండలం ఎర్రగుంటపల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ ఎర్ర బాల్లయ్య భార్య యల్లమ్మ మృతి బాధాకరం అని నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.మంగళవారం డిండి మండలం ఎర్రగుంటపల్లి గ్రామంలో యల్లమ్మ మృత దేహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం యల్లమ్మ కుటుంబ సభ్యులకు మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ......యల్లమ్మ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.యల్లమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.ఆయన వెంట మాల్ రెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి,లక్ష్మీపతి, రమావత్ తూలిసిరామ్,పేట వెంకటయ్య,శేఖర్,తదితరులు ఉన్నారు.

## దైవ చింతనతో మానసిక ప్రశాంతత

**-వేణుగోపాల స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన :- మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్**



**దేవరకొండ సెప్టెంబర్ 17 శాసనసభ న్యూస్ ప్రతినిధి :-** ప్రతి ఒక్కరు వేణుగోపాల స్వామి అనుగ్రహం పొందాలి అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ గారు అన్నారు.మంగళవారం డిండి మండలం దేవత్ పల్లి తాండలోని వేణుగోపాల స్వామి దేవాలయంలో మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుంది అని ఆయన తెలిపారు.ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కల్గి ఉండాలి ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రమావత్ లక్ష్మీపతి, రమావత్ తూలిసిరామ్, మాజీ ఎంపీటీసీ సర్య నాయక్,శోభన్,వెంకటేష్,రమేష్,పరమేష్,తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరించిన ఎమ్మెల్యే బాలు నాయక్



ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎమ్మెల్యే గారి క్యాంప్ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలునాయక్ మాట్లాడుతూ 1948 సెప్టెంబర్ 17న రాచరికం అంతమై భారత యూనియన్ లో విలీనం కావడంతో తెలంగాణ గడ్డపై ప్రజాస్వామిక ప్రస్థానం ప్రారంభమైందని గుర్తుచేశారు. స్వరాష్ట్రం ఏర్పడిన పదేండ్ల తర్వాత జయ జయహే తెలంగాణ జయకే తనమంటూ అధికారిక గీతంతో తెలంగాణ తల్లిని సమున్నతంగా గౌరవించుకోవడం గర్వకారణమని, ప్రజాస్వామిక స్ఫూర్తిని ప్రజాప్రభుత్వం కొనసాగిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, యువజన విభాగ నాయకులు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల లింగస్వామి తండ్రి పెద్దులు దశదినకర్మ కార్యక్రమంలో మాధగోని జంగయ్య గౌడ్



**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 17 శాసనసభ న్యూస్ ప్రతినిధి** సంస్థాన్ నారాయణపురం మండలం కేంద్రంలోని వేంకటేశ్వర పంక్షన్ హాల్లో జరిగిన సంస్థాన్ నారాయణపురం మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఉప్పల లింగ స్వామి తండ్రి దశ దిన కర్మ కార్యక్రమంలో పాల్గొని ఉప్పల పెద్దులు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించిన కాంగ్రెస్ పార్టీ ఇబ్రహీంపట్నం నియోజకవర్గం సీనియర్ నాయకుడు మాధగోని జంగయ్య గౌడ్. అనంతరం లింగ స్వామి కుటుంబ సభ్యులను పరామర్శించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మునుగోడు నియోజకవర్గం మైనార్టీ నాయకుడు యండి. రహీం షరీఫ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బైకని నరేందర్ యాదవ్, అందే నరేష్ యాదవ్, మంచాల మండలం వైయస్సార్ యువసేన నాయకుడు లొంగరి యాదగిరి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్బీ స్టేడియం మరమ్మతులకు 50 కోట్లు మంజూరు..

-క్రీడలకు అధిక ప్రాధాన్యత.
విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు ముఖ్యం.
తొర్రూర్ లో క్రీడా మైదానానికి స్థలంచూడాలి...
అధికారులకు ఆదేశాలు జారీ చేసిన ఎమ్మెల్యే మల్ రెడ్డి..



**తుర్కయంజాల్, సెప్టెంబర్ 17:( శాసనసభ)** కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు.తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి తొర్రూరులో నిర్వహించిన టీపీఎల్ విజేతలకు మల్‌రెడ్డి రంగారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై బహుతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు కూడా ఎంతో ముఖ్యమని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. తెలంగాణలో గత పాలకులు క్రీడలను నిర్లక్ష్యం చేశారని, అందువల్ల గ్రామీణ యువతీయువకులు ఆటలకు దూరమయ్యారని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా క్రీడా మైదానాల ఏర్పాటుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టినట్లు పేర్కొన్నారు. కేసీఆర్ హయాంలో ఎల్బీనగర్‌లోని ఇండోర్‌స్టేడియం భ్రష్టుపట్టిపోయిందని విద్యార్థులకు ఆటలు, చదువు విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం చూస్తోందన్నారు.స్టేడియాన్ని మళ్లీ వాడుకలోకి తెచ్చే విధంగా చూస్తామని ఎమ్మెల్యే వెల్లడించారు. ఎల్బీనగర్ స్టేడియం మరమ్మతుల నిమిత్తం రూ.50కోట్లు ప్రభుత్వం మంజూరు చేసిందని పేర్కొన్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గ పరిధిలోని తొర్రూరులో క్రీడా మైదానం ఏర్పాటుకు స్థలం చూడాలని అధికారులను మల్‌రెడ్డి రంగారెడ్డి ఆదేశించారు. అనంతరం రాష్ట్ర రోడ్ల కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ తమ నైపుణ్యాన్ని చాటుకోవాలన్నారు. ఆటగాళ్ల నైపుణ్యం గ్రామం, మండలం, జిల్లా, రాష్ట్ర, దేశ స్థాయిలో ఎదగాలని రాంరెడ్డి ఆకాంక్షించారు. విద్యార్థుల్లో దాగివున్న టాలెంట్‌ను వెలికి తీసేందుకు ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందన్నారు. తదనంతరం టీపీఎల్ విన్నర్ సంరెడ్డి ఓంకారెడ్డికి చెందిన స్పార్టన్స్‌కు రూ.1.11లక్షలు, రన్నరప్ వంగేటి నరేందర్‌రెడ్డి టీమ్‌కు రూ.50,055లను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ నక్క శివలింగం గౌడ్, సోలిపురం వెంకటరామిరెడ్డి, వంగేటి గోపాల్‌రెడ్డి, డి.రాజుగుప్తా, శ్రీపాల్‌రెడ్డి, గ్రామ యువకులు, టోర్నమెంట్ నిర్వాహకులు పాల్గొన్నారు

# విశేష పూజలు అందుకున్న గణనాథులు.





**తుర్కయంజాల్, సెప్టెంబర్ 17:( శాసనసభ)** సకల లోకాల సర్వ జనులకు శుభాలు కలిగించే ఆ బొజ్జ గణపయ్య పండుగను వాడవాడలా ఘనంగా నిర్వహిస్తున్నారు. తుర్కయంజాల్ మున్సిపల్ పరిధిలో నెలకొల్పబడిన మండపాల వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమాలు, పలు మండపాల వద్ద నిమజ్జన వేడుకలను పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నారు.మంగళవారం మున్సిపల్ పరిధి 15 వ వార్డు పరిధిలోని పలు కాలనీలల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాల వద్ద ఏర్పాటు చేసిన పూజా కార్యక్రమాలలో స్థానిక కౌన్సిలర్ వేముల స్వాతి అమరేందర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ సకల విఘ్నాలు తొలగించే విఘ్నేశ్వరుని భక్తిశ్రద్ధలతో పూజిస్తే కలుగుతాయన్నారు. పూజా కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ నక్క స్రవంతి రమేష్ గౌడ్, కాలనీ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, నరేందర్ రెడ్డి,రాజు యాదవ్,యాదగిరి,శివ,వినోద్ గౌడ్,యశ్వంత్ గౌడ్,బన్నీ గౌడ్,కాలనీ సభ్యులు, యువకులు,మహిళలు,తదితరులు పాల్గొన్నారు....





# ఘనంగా తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలు





**జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన వేం నరేందర్ రెడ్డి ముఖ్యమంత్రి సలహాదారు (ప్రజా వ్యవహారాలు)**

**రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్, సెప్టెంబర్ 17 శాసనసభ న్యూస్ ప్రతినిధి** రంగారెడ్డి జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కొంగరకలాన్ లో మంగళవారం తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. ఈ వేడుకలకు జిల్లా యంత్రాంగం విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేసింది. ముఖ్య అతిథిగా గౌరవ వేం నరేందర్ రెడ్డి గౌరవ ముఖ్యమంత్రి సలహాదారు (ప్రజా వ్యవహారాలు) గారు విచ్చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అంతకుముందు పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించిన గౌరవ ముఖ్యమంత్రి సలహాదారు (ప్రజావ్యవహారాలు) వేం నరేందర్ రెడ్డి పుర ప్రముఖులను, అధికార అనధికారులను కలిసి ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా ప్రగతిని, సెప్టెంబర్ 17 ప్రాముఖ్యతను వివరిస్తూ ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. ఈ వేడుకల్లో శాసన సభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి, వీర్లపల్లి శంకర్, ప్రకాష్ గౌడ్, జిల్లా కలెక్టర్ శశాంక, అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్, జిల్లా రెవిన్యూ అధికారి సంగీత, కలెక్టరేట్ ఏ.ఓ. సునీల్, ప్రజా ప్రతినిధులు, అన్ని శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది, ప్రజలు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సాధనలో అసువులు బాసిన అమరులకు జోహార్లు

**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 17 శాసనసభ న్యూస్ ప్రతినిధి** తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా ఇబ్రహీంపట్నం మున్సిపల్ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన మున్సిపల్ చైర్మన్ కప్పరి స్రవంతి. తెలంగాణ అమర వీరుల స్మరించుకున్న తెలంగాణ సమాజం, నిజాం నిరంకుషాన్ని ప్రశ్నించి, రజాకార్లను ఎదిరించి,తెలంగాణ స్వతంత్ర సాధనలో ,అమరులైన వీరులకు జోహార్లు అర్పించారు. మున్సిపల్ చైర్మన్,కమిషనర్ రవీంద్ర సాగర్, వైస్ చైర్మన్ బర్ల మంగా జగదీశ్వర్ యాదవ్, కౌన్సిలర్లు ఈర్లపల్లి సునీత వెంకట్ రెడ్డి, ఆకుల మమత ఆనంద్, సీనియర్ నాయకులు తాళ్ల మహేష్ గౌడ్, సుబ్బారి మల్లిక పాండు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



## తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలు.



**తుర్కయంజాల్,సెప్టెంబర్ 17 :(శాసనసభ )** తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకల సందర్భంగా తుర్కయంజాల్ పురపాలక సంఘం చైర్ పర్సన్ మల్ రెడ్డి అనురాధ రాం రెడ్డి మంగళవారం జాతీయ జెండా ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ కే అమరేందర్ రెడ్డి, టి.పి.సి.సి సభ్యులు, కౌన్సిలర్ కాకుమాను సునీల్, కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ కరాటే శ్రీలత అనిల్ కుమార్, కౌన్సిలర్లుకొంద్రు మల్లేష్, మర్రి మాధవి మహేందర్ రెడ్డి, మేతరి అనురాధ దర్శన్, గుండా భాగ్యమ్మ ధన్ రాజ్, పుల్ల గుర్రం కీర్తన విజయ నంద్ రెడ్డి,కుంట ఉదయ శ్రీ గోపాల్ రెడ్డి,మేనేజర్ శ్రీధర్ రెడ్డి, శానిటరీ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, మున్సిపల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## వినాయక నిమజ్జనం కోసం చేసిన ఏర్పాట్లను పరిశీలించిన



**తుర్కయంజాల్, సెప్టెంబర్ 17 (శాసనసభ ).** గణేష్ నిమజ్జనం సందర్భంగా మాసబ్ చెరువులో వినాయక నిమజ్జనం కోసం చేసిన ఏర్పాట్లను పరిశీలించిన చైర్ పర్సన్ మల్ రెడ్డి అనురాధ రాంరెడ్డి తో కలసి పర్యవేక్షించిన తెలంగాణ పిసిసి సభ్యులు,కౌన్సిలర్ కాకుమాను సునీల్, మున్సిపల్ కమిషనర్ అమరేందర్ రెడ్డి, కౌన్సిలర్లు తదితరులు ఉన్నారు.

## ఆదిభట్ల మున్సిపాలిటీలో ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు



ఆదిభట్ల, సెప్టెంబర్ 17 శాసనసభ న్యూస్ ప్రతినిధి తెలంగాణ విమోచన దినోత్సవం (ప్రజా పాలన) దినోత్సవం సందర్భంగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఆదిభట్ల మున్సిపాలిటీ ఆవరణలో మంగళవారం జెండా ఆవిష్కరణ చేసి ప్రసంగించిన చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కామాండ్ల యాదగిరి, కౌన్సిలర్లు లావణ్య పాండురంగారెడ్డి, అర్చన రామిరెడ్డి, కమిషనర్ బాలకృష్ణ,వివిధ శాఖల అధికారులు,గ్రామ పెద్దలు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థికి నగదు బహుమతి అందజేత

**చింతపల్లి, సెప్టెంబర్ 17 శాసనసభ న్యూస్ ప్రతినిధి** చింతపల్లి మండల పరిధిలోని గడియ గౌరారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో పదవ తరగతి చదివిన శెట్టిపల్లి అంకిత 2023 - 2024 విద్యా సంవత్సరం పదవ తరగతిలో 10 బై 10 జిపిఎ సాధించి ఇటీవల బాసర ట్రిబుల్ ఐటీ లో సీటు సాధించింది. సెప్టెంబర్ 17 ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా ఆ పాఠశాలలో పనిచేసే గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు నీరుడు అంజయ్య పాఠశాలలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అదే గ్రామానికి చెందిన ఆర్టీసీ కండక్టర్ జి ఈశ్వరయ్య పదవ తరగతిలో ప్రథమ ర్యాంకు సాధించిన విద్యార్థికి శెట్టి పెల్లి అంకితకు 1000 రూపాయలు, ద్వితీయ ర్యాంక్ సాధించన మరో విద్యార్థి చికినాల పల్లి శ్రీ కీర్తికి 500 రూపాయలను నగదు ప్రోత్సాక బహుమతిగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బి వెంకటేశం, కే కృష్ణారెడ్డి, ఎన్ వెంకటేశ్వర్లు, వాణి కుమారి, భాగ్యలక్ష్మి, శ్రీలత, హేమ,సువర్ణ, సుమలత, పద్మ,కృష్ణయ్య,అన్నపూర్ణ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఘనంగా ఘడియ గౌరారం జైశ్రీరామ్ యూత్ ఆధ్వర్యంలో గణేష్ శోభాయాత్ర




**చింతపల్లి, సెప్టెంబర్ 17 శాసనసభ న్యూస్ ప్రతినిధి** చింతపల్లి మండలం ఘడియ గౌరారం గ్రామంలో జై శ్రీరామ్ యూత్ ఆధ్వర్యంలో కొలువై ఉన్న ఘన నాథునికి ఘడియ గౌరారం బిఆర్ ఎస్ పార్టీ శ్రేణులు మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం శోభయాత్రలో పాల్గొన్నారు. ఆటపాటలతో అలరించారు. అనంతరం నిమజ్జన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ పత్తి వ్యాపారి వరికుప్పల వెంకట్రాములు,ఊజ్జిని విద్య సాగర్ రావు, తంగెళ్ళ శ్రీనివాసులు, యూత్ అసోసియేషన్ సభ్యులు .తదితరులు పాల్గోన్నారు.

## స్వచ్ఛత హిసేవ 2024 సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 02 వరకు చేపట్టబోయే కార్యక్రమాల

**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 17 శాసనసభ న్యూస్ ప్రతినిధి** ఇబ్రహీంపట్నం "మున్సిపల్ చైర్మన్ కప్పరి స్రవంతి ఆధ్వర్యంలో స్వచ్ఛత హిసేవ 2024 సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 02 వరకు చేపట్టబోయే కార్యక్రమాల పై మొదటి రోజు స్వచ్ఛత పై ప్రణామం చేసిన మున్సిపల్ కమిషనర్ రవీందర్ సాగర్, బర్ల మంగ జగదీశ్వర్ యాదవ్,ఈర్లపల్లి సునీత వెంకట్ రెడ్డి,ఆకుల మమతా ఆనంద్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.





# సునీల్‌కి దిమ్మతిరిగే ట్విస్ట్ ఇచ్చిన త్రివిక్రమ్

కమెడియన్, విలన్, క్యారెక్టర్ ఆర్టిస్ట్ సునీల్ సినిమాల్లో సక్సెస్ అయ్యాడంటే దానంతటికీ కారణం దర్శకుడు త్రివిక్రమ్శ్రీనివాస్ అని చెప్పుకోవచ్చు. వీరిద్దరూ సినిమాలోకి రాకముందు నుంచే మంచి ఫ్రెండ్స్ అయ్యారు. త్రివిక్రమ్ తన టాలెంట్ తో రచయిత, డైరెక్టర్ అయ్యాడు. ఆయన తన సినిమాల్లో సునీల్ కి అవకాశాలు ఇచ్చాడు. సునీల్ కోసం ప్రత్యేకంగా పాత్రలు రాసి అతన్ని బాగా హైలైట్ చేశాడు. సునీల్ కూడా చాలా టాలెంటెడ్ కమెడియన్ అని చెప్పుకోవచ్చు. అందుకే త్రివిక్రమ్ రాసిన క్యారెక్టర్లలో ఇరగదీసి టాప్ కమెడియన్ అయిపోయాడు. గతంలో వీరిద్దరూ హైదరాబాద్ వచ్చి ఒకే రూమ్ ఉంటూ సినిమా అవకాశాల కోసం ట్రై చేశారు. అయితే ఇంత ట్రై చేసినా వారికి వెంటనే అవకాశాలు రాలేదు మరోవైపు నుంచి జేబులో డబ్బులు అన్ని ఖాళీ అయిపోయాయి. ఆ పరిస్థితుల్లో రెంటు కట్టలేక రూమ్ ఖాళీ చేశారు. అలాంటి దరిద్రంలో త్రివిక్రమ్ చేసిన ఒక పని తనకు ఆశ్చర్యం కలిగించిందని సునీల్ తాజాగా చెప్పుకొచ్చాడు. "త్రివిక్రమ్, నేనూ కలిసి లక్డీకపూల్‌లో ఓ రూమ్ రెంట్‌కి తీసుకున్నాం. ఒకానొక దశలో రెంట్ కట్టడానికి మనీ లేని పరిస్థితికి చేరుకున్నాము. ఇక రూమ్ ఖాళీ చేసే వెళ్లిపోక తప్పదు అని అర్థం అయింది. నా పాత బట్టల్లో చెక్ చేస్తే మొత్తం రూ.12 దొరికాయి. ఆ తర్వాత లగేజ్ పట్టుకుని, బస్టాప్‌కు బయలుదేరాం. రాత్రి 9 గంటలకు మేం వెళ్లాల్సి వచ్చింది. అలాంటి పరిస్థితుల్లో కూడా నేను బాధపడలేదు. ఎందుకంటే అప్పట్లో రూ.3కే దిల్ ఖుష్ ఐటమ్ వచ్చేది. ఆ రాత్రికి చెరొకటి తిని కొద్దిగా వాటర్ తాగి ఎవరైనా ఫ్రెండ్ ఇంటికి వెళ్లి నిద్రపోదాం అనుకున్నాం.



# అనుభవాలే జ్ఞాపకాలుగా 'వీరాంజనేయులు విహారయాత్ర'

'ఓటీటీ వేదికకి కొత్త అర్థం చెప్పిన చిత్రం 'వీరాంజనేయులు విహారయాత్ర'. ఇందులో నేనొక భాగం కావడం నా అదృష్టం" అన్నారు ప్రముఖ నటుడు వీకే నరేశ్.ఆయనతోపాటు, రాగ్ మయూర్, ప్రియ వడ్లమాని, శ్రీలక్ష్మి, ప్రియదర్శిని, రవితేజ, హర్షవర్ధన్ కీలక పాత్రలు పోషించిన చిత్రమిది. అనురాగ్ పాలుట్ల దర్శకత్వం వహించారు. బి.బాపినీడు, సుధీర్ ఈదర నిర్మాతలు. గత నెల 14న ఈటీవీ విన్‌లో విడుదలై విశేష ప్రేక్షకాదరణ పొందుతోంది.ఈ సందర్భంగా సోమవారం హైదరాబాద్‌లో విజయోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నరేశ్ మాట్లాడుతూ "ఉషాకిరణ్ మూవీస్‌కి 'శ్రీవారికి ప్రేమలేఖ' ఎంతో, ఈటీవీ విన్‌కి ఇదీ అంతే అని ఇదివరకు జరిగిన వేడుకలో చెప్పా. అదే నిజమైంది. నేను నటించిన 'సామజవరగమన' తర్వాత 40 రోజుల్లో 20 కథలు వినాల్సి వచ్చింది.ఈ సినిమా తర్వాత పది రోజులుగా కొత్త కథలు వస్తూనే ఉన్నాయి. నా కెరీర్‌కి ఓ గొప్ప మలుపు ఈ చిత్రం. 52 ఏళ్లుగా సాగుతున్న నా కెరీర్‌లో ఇది మరిచిపోలేని సినిమా" అన్నారు. రాగ్ మయూర్ మాట్లాడుతూ "సహజమైన విజయం ఇది. ఎంతో మంది హృదయాల్ని స్పృశించింది. ఇప్పటికీ రోజూ ట్వీట్లు వస్తూనే ఉన్నాయి. విజయవంతమైన ఈ విహారయాత్ర కొనసాగుతూనే ఉంటుంది" అన్నారు. అనురాగ్ మాట్లాడుతూ "అనుభవాలే జ్ఞాపకాలు. జ్ఞాపకాలే కథలు, కథలే మనం. నాకొక అందమైన అనుభవం ఈ సినిమా. మంచి కథ అని నమ్మి బృందంలోని ప్రతి ఒక్కరూ నాకంటే ఎక్కువగా కష్టపడ్డార"న్నారు. ఇలాంటి సినిమాలు, విజయాలు వస్తున్నప్పుడు మరింత మంచి కథల్ని తెరకెక్కించాలనే స్ఫూర్తి కలుగుతుందని అతిథులు చెప్పారు.



# రెమ్యునరేషన్ అమాంతం పెంచేసిన తృప్తి డిమ్రి..!



చాలా రోజులుగా సోషల్ మీడియాను షేక్ చేస్తున్న భామల్లో టాప్‌లో ఉంటుంది తృప్తి డిమ్రి యానిమల్ సినిమాలో అందాలు ఆరబోసి బాక్సాఫీస్‌ను షేక్ చేసిన ఈ బ్యూటీ అతి తక్కువ కాలంలోనే బాలీవుడ్‌లో వన్ ఆఫ్ ది బిజీయెస్ట్ హీరోయిన్‌గా మారిపోయింది. మరోవైపు బ్యాడ్ న్యూజ్ కూడా మంచి వసూళ్లు రాబట్టింది. ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీగా ఉన్న ఈ భామ ఇప్పుడు బీటౌన్ దర్శకనిర్మాతలకు మోస్ట్ వాంటెడ్ హీరోయిన్‌గా మారిందనడంలో ఎలాంటి సందేహం లేదు. ఇదిలా ఉంటే ఈ భామ తన రెమ్యునరేషన్‌ను భారీగా పెంచేసిందన్న వార్త ఒకటి ఇండస్ట్రీ సర్కిల్‌లో రౌండప్ చేస్తోంది. తాజా టాక్ ప్రకారం తృప్తి డిమ్రి రూ.6 కోట్ల నుంచి 10 కోట్లకు పెంచేసిందని ఇన్‌సైడ్ టాక్. కాగా తృప్తి డిమ్రి సక్సెస్ వేవ్‌లో దూసుకెళ్తుండటంతో రెమ్యునరేషన్‌ను అమాంతం పెంచేసిందన్న వార్త నెట్టింట వైరల్ అవుతోంది. తృప్తి డిమ్రి ఖాతాలో భూల్ భులయ్యా 3, ధడక్ 2, %ఎఱఎెనెఎ ఎఱనఋ ఋ ఔశీష్ట్ర ఔఋశ్రీఋ ఎఱనవశీ% సినిమాలున్నాయి. వీటితోపాటు పలు సినిమాలు చర్చల దశలో ఉన్నాయి.

# దేవర కోసం కదిలి వస్తున్న సూపర్ స్టార్

టాలీవుడ్‌లో ఇప్పుడు ఎక్కడ చూసిన యంగ్ టైగర్ ఎన్టీఆర్ నటించిన లేటెస్ట్ చిత్రం 'దేవర' మేనియా నే కనిపిస్తుంది. అరవింద సమేత చిత్రం తర్వాత దాదాపుగా ఆరేళ్ళ తర్వాత ఎన్టీఆర్ నుండి వస్తున్న సోలో హీరో చిత్రం ఇది.అంతే కాదు వంటి గ్లోబల్ హిట్ తర్వాత వస్తున్న సినిమా కూడా కావడంతో ఈ చిత్రంపై అంచనాలు తారాస్థాయిలో ఉన్నాయి. రెండు తెలుగు రాష్ట్రాల్లో ఇంకా అడ్వాన్స్ బుకింగ్స్ మొదలు కాలేదు కానీ ఓవర్సీస్ లో అడ్వాన్స్ బుకింగ్స్ మొదలయ్యాయి. అక్కడ కేవలం నార్త్ అమెరికా నుండే ఈ చిత్రానికి ఇప్పటి వరకు 1.3 మిలియన్ డాలర్స్ కి సంబంధించిన అడ్వాన్స్ బుకింగ్స్ జరిగాయి. ఈ ఏడాది వెయ్యి కోట్ల రూపాయిల గ్రాస్ ని కొల్లగొట్టిన 'కల్కి' చిత్రం ప్రీమియర్స్ ట్రెండ్ కంటే ఎక్కువ ఇది.ఇదే ట్రెండ్ కొనసాగితే ఈ చిత్రం ప్రీమియర్ షోస్ నుండే 3 మిలియన్ డాలర్స్ కి పైగా గ్రాస్ వసూళ్లను సాధించే అవకాశం ఉంది. ఎన్టీఆర్ అభిమానులు ఈ అడ్వాన్స్ బుకింగ్స్ క్రేజ్ ని మనస్ఫూర్తిగా ఎంజాయ్ చేస్తున్నారు.ఇదిలావుండగా టాలీవుడ్ స్టార్ ఎన్టీఆర్ అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న పాన్-ఇండియా యాక్షన్ డ్రామా దేవరకు సంబంధించిన ప్రమోషన్‌లు కొన్ని రోజుల క్రితం ముంబైలో గ్రాండ్ నోట్‌గా ప్రారంభమయ్యాయి. ఎన్టీఆర్, చిత్ర కథానాయిక జాన్వీ కపూర్ మరియు ప్రధాన విరోధి సైఫ్ అలీ ఖాన్ వివిధ ప్రచార ఇంటర్వ్యూలు మరియు ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో పాల్గొన్నారు. తాజాగా అందుతున్న సమాచారం ప్రకారం దేవర సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ సెప్టెంబర్ 22న హైదరాబాద్‌లో జరగనుంది.